# దేవుని యందు విశ్వాసముంచిన గుడ్డివాన్ని యేసు స్వస్థపర్చాడు

క్రింది వాటిలో పిల్లలకు సరిపోయే ఏ కార్యక్రమాన్నైనా ఎన్నుకొండి.

**ప్రార్థన :** ప్రియమైన దేవా, బర్తిమయివలె మేం కూడ నీ యందు విశ్వాసముంచడానికి, మా పాపాలను క్షమించగల మరియు మమ్మల్ని స్వస్థపర్చగల సామర్థ్యం ఉన్న నీ శక్తిని బలంగా నమ్మడానికి సహాయంచేయి.

విశ్వాసంగల ఒక అంధున్ని యేసు ఎలా స్వస్థపర్చాడో **మార్కు 10:46–52**లో చూడండి.

కథ చెప్పడానికి ముందు, యేసు బర్తిమయిని ఎలా స్వస్థపర్చాడో జాగ్రత్తగా విని తెలుసుకోమని పిల్లలకు **చెప్పండి.**

కథ చెప్పిన తర్వాత పిల్లలను క్రింది **ప్రశ్నలడగండి.**

- యేసు వస్తున్నాడని తెలిసినప్పుడు బర్తిమయి ఏం చేశాడు?
- బర్తిమయి చుట్టూ ఉన్న ప్రజలు అతనితో ఏమన్నారు?
- బర్తిమయి పిలవడం విన్న యేసు ఏం చేశాడు?
- యేసు బర్తిమయిని ఏమడిగాడు?
- యేసు బర్తిమయిని ఎందుకు స్వస్థపర్చాడు?

**కార్యక్రమం :** కొంత మంది పిల్లల కళ్ళకు గంతలు కట్టండి :

- అలా ఉండడం వల్ల ఏమనిపిస్తుందో పిల్లల నడగండి.
- మరికొంత మంది పిల్లలను బర్తిమయి చుట్టూ ఉండే ప్రజల పాత్ర ధరించమని చెప్పండి. బర్తిమయి నోరు మూయించి నిశ్శబ్దంగా ఉంచడానికి వారేం అంటారో ఊహించండి (జవాబు : వారు బహుశా ఇలా అనవచ్చు "యేసుఏ మాత్రం తీరికలేకుండా ఉన్నాడు నీతో మాట్లాడడు" నీవెవరో యేసుకు తెలియదు" "నీ గ్రుడ్డితనం పాపానికి శిక్ష" "నీవు యేసుకు ప్రాముఖ్యమైన వ్యక్తివి కాదు" మొదలైనవి అనవచ్చు.
- ఆ విధంగా మాట్లాడిన వారికి నీవైతే ఏమి జవాబిస్తావో ఆలోచించు.

యేసు బర్తిమయిని స్వస్థపర్చిన సంఘటనను నాటికగా **ప్రదర్శించండి.** మార్కు 10:46–52.

- **పెద్దపిల్లలు** లేదా పెద్దవారు **యేసు, బర్తిమయి మరియు కథకుని** పాత్రలు ధరించాలి. బర్తిమయి పాత్రధారి ఒక పాతకోటు లేదా అంగీ ధరించి కళ్ళు మూసుకొని కూర్చోవాలి.
- **చిన్న పిల్లలు : శిష్యులు** మరియు **ప్రజల** పాత్రలు ధరించాలి.

**కథకుడు :** మార్కు 10:46–52 చదవాలి.

**ప్రజలు :** చూడండి యేసు వస్తున్నాడు. దేవుడు వాగ్దానం చేసిన రక్షకుడతడే.

**బర్తిమయి :** యేసూ! దావీదు కుమారుడా నన్ను కరుణించు!

**ప్రజలు:** నిశ్శబ్దంగా ఉండు ఆయనను తొందరపెట్టొద్దు.

హుంష్ ఊరుకో! ఆయనేం చెప్తున్నాడో మేం వినాలను కొంటున్నాం.

**బర్తిమయి :** దావీదు కుమారుడా! యేసూ! నన్ను కరుణించు.

**యేసు :** ఆగండి! (అందరూ ఆగిపోతారు) అతన్నిక్కడికి తీసుకొని రండి.

**ప్రజలు :** భయపడకు! ధైర్యంగా ఉండు! లేచి నిలబడు! ఆయన నిన్ను పిలుస్తున్నాడు (అని అంటూ అతన్ని యేసునొద్దకు తీసుకొనివస్తారు. బర్తిమయి తన పాత అంగీ తీసిపారేస్తాడు.

**యేసు :** నీ కొరకు నేనేం చేయాలని కోరుతున్నావ్?

**బర్తిమయి :** గొప్ప బోధకుడా, నేను చూపు పొందాలను కొంటున్నాను.

**యేసు :** (అతని కళ్ళను ముట్టి) వెళ్ళు! నీ విశ్వాసం నిన్ను స్వస్థపర్చింది.

**కథకుడు :** అతడు వెంటనే చూపుపొంది యేసు వెంట వెళ్ళాడు అని చెప్పి నాటిక ప్రదర్శనలో సహాయపడిన వారందరికి కృతజ్ఞతలు తెలపాలి.

ఆరాధన నడిపించే ముఖ్యనాయకునితో కలిసి క్రింది ఏర్పాట్లు చేయండి.

- ఆరాధన సమయంలో పెద్దల ముందు నాటికను ప్రదర్శించాలి.
- పాఠం ప్రారంభంలో ఇవ్వబడిన ప్రశ్నలను పిల్లలు పెద్దలనడగవచ్చు.
- పిల్లలు సిద్ధంచేసుకొన్న మరేదైనా అంశాన్ని కూడ అంటే కవిత, పాట మొదలైనవి వారు ప్రదర్శించవచ్చు.

ఒక అంధుని **పటాన్ని గీయండి** (కేవలం తల మాత్రమే చిత్రించిన పటం బాగనిపించకపోతే పూర్తి వ్యక్తి పటాన్నిగీయండి)



- పెద్ద పిల్లలు చిన్న పిల్లలకు సహాయం చేయాలి.
- కళ్ళు మూసుకొన్న ఒక ముఖం గీయండి. యేసు శక్తి నందు మనం విశ్వాసముంచకుంటే మన జీవితాలు ఎలా ఉంటాయో ఆ పటం వివరిస్తుంది.
- పిల్లలు తాము గీసిన పటాలను పెద్దలకు చూపించి వాటి అర్థాన్ని వివరించాలి.

**కవిత :** ఇద్దరు పిల్లలు **యెషయా 53:4 మరియు 5** వచనాలను ఒక్కొక్కరు ఒక వచనం కంఠతా చెప్పాలి.

*నిశ్చయముగా అతడు మన రోగములను భరించెను, మన వ్యసనములను వహించెను*
*అయినను మొత్తబడినవానిగాను, దేవునివలన బాధింపబడినవానిగాను, శ్రమనొందినవానిగాను మనమతనిని ఎంచితిమి.*

*మన యతిక్రమక్రియలనుబట్టి అతడు గాయపరచబడెను*
*మన దోషములనుబట్టి నలుగగొట్టబడెను, మన సమాధానార్థమైన శిక్ష అతనిమీద పడెను*
*అతడు పొందిన దెబ్బలచేత మనకు స్వస్థత కలుగుచున్నది.*

ఈ రోజుల్లో యేసు ఏవిధంగా స్వస్థపరుస్తున్నాడో తెలిపే సంఘటనలు తాము చూసినవి లేదా విన్నవి వివరిస్తూ పెద్దపిల్లలు కవితలు లేదా పాటలు వ్రాయాలి.

లూకా 11:9 కంఠస్థం చేయాలి.

ప్రార్థన : ప్రియమైన తండ్రీ నీమాటలను వినడానికి మరియు నమ్మడానికి నీవు మా ఆత్మీయ నేత్రాలు మరియు చెవులు తెరిచినందుకు వందనాలు. మా పాపాల నుండి నీవు మమ్మల్ని రక్షించి స్వస్థపర్చగలిగిన శక్తిమంతుడవైనందుకు నిన్ను స్తుతిస్తున్నాము. నీ శక్తిని నమ్మడానికి మరియు బర్తిమయివలె అవసరతలో నీకుమొరపెట్టడానికి సహాయంచేయి.

Copyright © 2004 by Paul-Timothy. May be freely copied. Download from www.Paul-Timothy.net